

# కూటమి నాయకులకు అందుబాటులో ఉంటాం

**రంపచోడవరం శాసనసభ్యులు శిరీష దేవి**

**గంగవరం, పెన్ పవర్, ఆగస్టు28:** కూటమి విజయానికి, పార్టీలో కష్టపడి పని చేసిన ప్రతీ కార్యకర్తకు అన్ని వేళల్లో అందుబాటులో ఉంటూ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి, తెలుగు యువత అధ్యక్షుడు విజయభాస్కర్ అన్నారు. బుధవారం గంగవరంలో కూటమి ముఖ్య నాయకులు కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ అభివృద్ధికి కూటమి భాగస్వామ్య నాయకులు టిడిపి, బిజెపి, జనసేన నాయకులు సహకరించాలన్నారు. గ్రామాల్లోని సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని కోరారు .ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు పాము అర్జున్, జనసేన మండల అధ్యక్షుడు కుంజం సిద్ధు, రాష్ట్ర రైతు కార్యదర్శి కనిగిరి రాంబాబు, బీజేపీ నాయకులు కంజం వెంకటేశ్వర్లు , ఆముదాల బంధ ఎంపీటీసీ ఆదినారాయణ, మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ, స్థానిక సర్పంచ్ కలుముల అక్కమ్మ, మాజీ ఎంపీటీసీలు బుల్లియమ్మ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**పెన్ పవర్ ఉభయ గోదావరి**

**కాకినాడ - డా॥ అంబేద్కర్ కోనసీమ - తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి - ఏలూరు**

# ఈవీఎం, వీవీప్యాట్ గోదాముకు పటిష్ట భద్రత



**జిల్లా కలెక్టర్ షణ్మోహన్**

**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 28** :ఈవీఎం, వీవీప్యాట్ (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల) లకు పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.బుధవారం కాకినాడ కలెక్టరేట్ వద్ద ఉన్న ఈవీఎం, వీవీప్యాట్ గోదామును జిల్లా కలెక్టర్ షణ్మోహన్. .రెవెన్యూ, ఎన్నికలు, అగ్నిమాపక శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను తనిఖీ చేసి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ప్రతి నెల ఈవీఎం, వీవీప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి, సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి డా.డి.తిప్పేనాయక్, కాకినాడ అర్బన్ తహసీల్దార్ వీ.జితేంద్ర, కలెక్టరేట్ ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ఎం.జగన్నాథం ఇతర ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ స్థలాన్ని ఆక్రమించి షాపునిర్మాణం



**కరప, పెన్ పవర్,ఆగస్టు28:** మండలం పెనగుదురులో గ్రామపంచాయతీ స్థలాన్ని ఆక్రమించుకుని, షాపునిర్మాణ పనిని చేపట్టడంపై గ్రామస్తుల నుంచి నిరసన వ్యక్తమవుతోంది. కూటమి నాయకుల అండదండలతో పంచాయతీ స్థలాన్ని కబ్జాచేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సదరు నాయకులు తాము ఏమిచేసినా అడిగేవారు ఎవరు అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు అంటున్నారు. పెనుగుదురులోని ఆరోగ్య ఉపకేంద్రం ఆనుకుని పంచాయతీకి చెందిన కొంతస్థలం ఖాళీ ఉంది. ఈస్థలంపై అధికారపార్టీకి చెందిన ఒకనాయకుడు కన్ను పడింది. అక్కడ షాపునిర్మాణం చేసుకో నేను చూసుకుంటానని ఒకరికి పంచాయతీ స్థలాన్ని అమ్మేసినట్టు, ఆస్థలంలో బుధవారం ఉదయాన్నే షాపు నిర్మాణం చేపట్టేందుకు పునాదికి గోతులు తవ్వారు. ఇసుక, కంకర వంటి సామాగ్రికూడా అక్కడ వేశారు. పంచాయతీ స్థలం ఆక్రమణపై గ్రామకార్యదర్శి బి.చంద్రకళను వివరణ కోరగా ఆరోగ్య ఉపకేంద్రం పక్కన ఖాళీస్థలం ఆక్రమించుకుని షాపునిర్మాణం చేస్తున్నట్టు గ్రామస్తులనుంచి ఫిర్యాదు వచ్చిందన్నారు. వెంటనే అక్కడకు వెళ్లి, షాపునిర్మాణం పనిని ఆపించివేశామన్నారు. నోటీసుజారీ చేసి, అక్కడ ఏవిధమైన నిర్మాణం చేపట్టకుండా చర్యలు తీసుకుంటామని గ్రామకార్యదర్శి తెలిపారు.

# అక్రమ గంజాయి రవాణా ఇద్దరు వ్యక్తులు అరెస్టు




**రావులపాలెం పెన్ పవర్ ఆగస్టు 28:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో కోనసీమ జిల్లా ఎస్పీ కృష్ణారావు ఆదేశాలతో కొత్తపేట ఇన్చార్జి డిఎస్పి పర్యవేక్షణలో రావులపాలెం టౌన్ సీఐ జేమ్స్ రత్న ప్రసాద్ వారు సిబ్బంది కలిసి అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులో తీసుకుని వారి వద్ద నుండి సుమారు 9లక్షలరూపాయల విలువ కలిగిన 180 కేజీల గంజాయిని బుధవారం సాయంత్రం పోలీసులు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేశారు.పోలీస్ లు చెప్పిన వివరాలు ప్రకారం రావులపాలెం మండలం రావులపాడు జాతీయ రహదారిపై బుధవారం రాత్రి టౌన్ సిఐ జేమ్స్ రత్న ప్రసాద్ తన సిబ్బంది తో తనిఖీలు నిర్వహిస్తుండగా యు పి 32 కెన్ 1458 లారీని తనిఖీ చేయగా సుమారు 180 కేజీల గంజాయి ను పోలీసులు గుర్తించి గంజాయిని రవాణా చేస్తున్న సీవెస్ సింగ్, పంకజ సురేష్ కాకా అనే ఇద్దరు వ్యక్తులను అదుపులో తీసుకుని గంజాయిని స్వాధీన పరచుకుని కేసు నమోదు చేసి గురువారం కోర్టులో హాజరు పరుస్తామని సీఐ జేమ్స్ రత్న ప్రసాద్ తెలిపారు . విశాఖపట్నం నుండి ఉత్తర ప్రదేశ్ గంజాయిని తరలిస్తున్నట్లు సీఐ జేమ్స్ రత్న రత్న ప్రసాద్ తెలిపారు .

## వైరల్ జ్వరాల పట్ల ప్రజలు
# అప్రమత్తంగా ఉండాలి

**పెన్ పవర్ ప్రతినిధితో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పూజ**

**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 28:** ప్రస్తుతం వైరల్ జ్వరాలు అధికంగా ప్రబలుతున్నాయని ప్రజలు వీటి పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని రాజపూడి ప్రాథమిక హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పూజ అన్నారు. బుధవారం ఆమె "పెన్ పవర్" ప్రతినిధితో మాట్లాడారు. ప్రజలు సీజనల్ వ్యాధులపై అవగాహనతో ఉండాలన్నారు. వర్షాలు అధికంగా పడి ఆగినప్పుడు వైరల్ జ్వరాలు, మలేరియా, డెంగూ వ్యాపిస్తాయన్నారు. వర్షపునీరు కొబ్బరి చిప్పల్లో, ఇతర చోట్ల నిల్వ ఉండిపోవడం వల్ల దోమలు వ్యాప్తి చెంది వ్యాధులకు కారణమవుతున్నాయన్నారు. ప్రజలు ఇంట్లోను, ఇళ్ల చుట్టుపక్కల ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు. నిల్వ నీరు లేకుండా చూడాలన్నారు. ఎక్కడికైనా వెళ్లినప్పుడు బయట నీళ్లు తాగడం మంచిది కాదన్నారు. టైఫాయిడ్ జ్వరాలు ఎక్కువగా ఉన్నందున ప్రజలు కాచి చల్లార్చిన నీరు తీసుకోసుకోవాలన్నారు. తమ రాజపూడి హాస్పటల్లో అన్ని రకాల వ్యాధులకు పరీక్షలు చేస్తున్నామని అన్ని వేళల తాము ఆసుపత్రిలో అందుబాటులో ఉంటామని డాక్టర్ పూజా వివరించారు.



# ఏలేశ్వరం గురుకుల పాఠశాలలో అస్వస్థకు గురైన విద్యార్థినులు క్షేమం.

**అస్వస్థకు గురైన 92 మందిలో 63 మంది డిశ్చార్జ్.**

**త్రాగే నీరు, ఫుడ్ శాంపిల్స్ రిపోర్టులు వచ్చిన తర్వాత బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం.**








**ఏలేశ్వరం, పెన్ పవర్, ఆగస్టు 28:** స్థానిక ఏలేశ్వరం గురుకుల పాఠశాలలో అస్వస్థకు గురైన విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి కుదుటపడిందని, అందరూ క్షేమంగా ఉన్నారని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అన్నారు. గురుకుల పాఠశాలలో విద్యార్థులు అస్వస్థకు గురయ్యారని తెలుసుకున్న ఎంపీ ఏలేశ్వరం సామాజిక ఆరోగ్య కేంద్రానికి బుధవారం సందర్శించారు. చికిత్స పొందుతున్న విద్యార్థినులతో ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసి, సిహెచ్ సూపరిండెంట్ జి ఎస్ ఎస్ కె శైలజ ను పిల్లలకు అందిస్తున్న వైద్యం పై చర్చించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ విద్యార్థినులకు డాక్టర్లు సకాలంలో సరైన వైద్యం అందించారని, ఎవరికి ఏ విధమైన ప్రమాదం లేదని అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు చికిత్స అనంతరం ఆరోగ్యం కుదురుకున్న విద్యార్థులను తల్లిదండ్రుల కోరిక మేరకు సెలవు పై ఇళ్లకు పంపిస్తున్నామన్నారు. అధికారులు గురుకుల పాఠశాలలో త్రాగునీరు, ఫుడ్ శాంపిల్స్ తీసుకొని టెస్టుల కోసం విశాఖపట్నం ల్యాబ్ కు పంపించడం జరిగిందన్నారు. రిపోర్టులు వచ్చిన తర్వాత బాధ్యులపై టెక్నిక్ చర్యలు తీసుకుంటామన్నారు. ఏలేశ్వరం చుట్టుపక్క మండలాలతో పాటు గిరిజన గ్రామాల ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న సిహెచ్ లో బ్లడ్ బ్యాంక్ అవసరం ఉందని ఎంపీని కోరగా, బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయడానికి ఎంత ఖర్చు అవుతుందో ఎస్టిమేషన్ తయారుచేసి పంపవలసిందిగా సిహెచ్ సీ సూపరిండెంట్ ను ఆదేశించారు. అనంతరం స్థానిక గురుకుల పాఠశాలను సందర్శించి అక్కడ పరిస్థితులను పరిశీలించారు. గురుకుల పాఠశాలకు అవసరమైన వసతులు, అవసరమైన వాటిని లిస్ట్ తయారుచేసి పంపాల్సిందిగా ప్రిన్సిపాల్ కె చంద్ర శారదను ఎంపీ ఆదేశించారు. ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని, విద్యార్థినుల క్షేమమే ముఖ్యమన్నారు. పాఠశాల యాజమాన్యం, డాక్టర్లు సకాలంలో స్పందించి మెరుగైన వైద్య సేవలు అందించడం వల్ల విద్యార్థినులు త్వరగా కోలుకున్నారన్నారు. ఇది ఇలా ఉండగా వాంతులు విరోచనాలు కడుపునొప్పి తో బాధపడుతున్న మరి కొంతమందిని స్థానిక సిహెచ్ సీ లో చేర్పించారని విషయం తెలుసుకున్న ప్రతిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ హుటాహుటిన ఆసుపత్రికి వచ్చారు. మంగళవారం రాత్రి ఇంటర్మీడియట్ విద్యార్థినులు వైద్యం కోసం ఆసుపత్రిలో చేరడంతో బుధవారం నాటికి అస్వస్థకు గురైన విద్యార్థుల సంఖ్య 92 కు చేరుకుంది. సక్రమంగా అందరికీ వైద్య అందించాలని సత్యప్రభ స్థానిక డాక్టర్లను ఆదేశించారు.

అయితే వారిలో కొంతమంది ఆరోగ్యం మెరుగవ్వడంతో డాక్టర్లు 63 మంది విద్యార్థినులు లను డిశ్చార్జ్ చేసి గురుకుల పాఠశాలకు పంపించారు. కలెక్టర్ అదేశాల మేరకు డిశ్చార్జ్ అయిన విద్యార్థులను తల్లిదండ్రుల కోరిక మేరకు ప్రిన్సిపాల్ చంద్ర శారద పిల్లలను సెలవు పై ఇళ్ళకు పంపించారు.

అయితే ఉదయం ముందుగానే జిల్లా అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ భావన పాఠశాలను సందర్శించి పాఠశాలలో ఏర్పాటు చేసిన అన్ని వసతులను పరిశీలించి అన్ని వసతులు బాగున్నాయని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ పాఠశాలకు అవసరమైన సౌకర్యాలను ప్రిన్సిపాల్ కే. చంద్ర శారద నోట్ ఫైల్ తయారుచేసి ఇస్తే వాటిని సమకూర్చడానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్ మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీ వెంట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వరుపుల తమ్మయ్య బాబు కూటమి నేతలు మూది నారాయణస్వామి, బొది రెడ్డి గోపాలకృష్ణ భారీ ఎత్తున జన సైనికులు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డిప్యూటీ వైద్యాధికారిణి డాక్టర్ సరిత, పెద్దాపురం ఆర్డీవో జె. సీతారామారావు , మండల తాసిల్దార్ ఆర్. వెంకటేశ్వర్ రావు, మండల విద్యాశాఖ అధికారి బి. అబ్బాయి, ఏలేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ జి ఎస్ ఎస్ కె శైలజ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## తప్పులు లేని సరైన ఓటరు జాబితాను సిద్ధం చేయాలి తహసిల్దార్ సయ్యద్



**పోడూరులో ఓటరు జాబితా పరిశీలించిన తహసిల్దార్**



**పోడూరు, పెన్ పవర్, ఆగస్టు -28 :** తప్పులు లేని సరైన ఓటర్ జాబితాను సిద్ధం చేయాలని పోడూరు తహసిల్దార్ సయ్యద్ మౌలాన పాజిల్ సూచించారు. పోడూరులో వాటర్ జాబితా వెరిఫికేషన్ ప్రక్రియను అధికారులతో కలిసి బుధవారం ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు ఎంతో విలువైందని ఓటర్ జాబితా సిద్ధం చేయడంలో తప్పులు దొర్లితే ఇబ్బందులు తలెత్తుతాయని అన్నారు. సరైన వాటర్ జాబితాని సిద్ధంచేసి అందుకే వెరిఫికేషన్ ప్రక్రియ చేయాల్సి వస్తుందని స్పష్టం చేశారు. ఓటర్ జాబితాలో పొరపాట్లు తావు లేకుండా వెరిఫికేషన్ ప్రక్రియ చేపట్టాలని సూచించారు ఎక్కడైనా తప్పులు ఓటర్ జాబితా యధాతథంగా కొనసాగితే స్థానిక బిఎల్ఓలే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

ఫిర్యాదులపై విచారణ..

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశాల మేరకు ప్రజలించి వచ్చిన ఫిర్యాదులు విచారించి ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామని సత్వరం పరిష్కరిస్తున్నామని పోడూరు తహసిల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ తెలిపారు. పోడూరు మండలం రావిపాడు పెనుమదం గ్రామాల్లో బుధవారం ప్రజల నుంచి అందిన ఫిర్యాదులపై విచారణ జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను వెనువెంటనే పరిష్కరించే దిశగా అధికారులను అప్రమత్తం చేశామన్నారు. ఈ ఫిర్యాదు గడువు దాటకుండా సద్గురు పరిష్కారం చూపేందుకు విచారణ చేపడుతున్నామన్నారు. రావుపాడు, పెనుమదం గ్రామాల నుంచి పిజిఆర్ఎస్ ఫిర్యాదులను విచారణ చేశామన్నారు. కార్యక్రమాలు ఆర్ ఐ కుందుల త్రిమూర్తులు, వీఆర్వోలు, ప్రజలు పాల్గొన్నారు

# చేకూరి సూరిబాబు కుటుంబానికి ప్రముఖుల పరామర్శ







**జడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్, మాజీ ఎంపీ కనుమూరి బాపిరాజు, మాజీ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాద్ రాజు కమలమ్మ చిత్రపటానికి నివాళులు**

**పోడూరు, పెన్ పవర్, ఆగస్టు -28:** ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్, పోడూరు సొసైటీ మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్, వైసిపి సీనియర్ నాయకుడు చేకూరి సూర్యనారాయణ రాజు(సూరిబాబు) మాతృమూర్తి చేకూరి సూర్య కమలం (పుల్లాయమ్మ) మృతి చెందిన సంగతి పాఠకులకు విధితమే. ఈ సందర్భంగా కమలమ్మ కుమారులు చేకూరి నరసింహరాజు (చిట్టిబాబు), చేకూరి సూరిబాబు ప్రభావతి, సాయిబాబా శ్రీనివాసరాజు (సాయి) సుచిత్ర, కుమార్తె సరిపల్లి అన్నపూర్ణ సూర్యనారాయణ రాజు మనుమలు చేకూరి ప్రదీప్ కుమార్ రాజు సాహితీ, దిలీప్ కుమార్ రాజు దివ్య, కిషన్ కుమార్ రాజు హైమ, సుధీర్ వర్మ మాధురి, మనుమరాళ్లు రుద్రరాజు జయలక్ష్మి శ్రీనివాసరాజు, రుద్రరాజు జ్యోతి సుబ్రహ్మణ్యం రాజు దంపతులను, మునిమనుమలు చేకూరి రిత్విక్ వర్మ, కనిష్క వర్మ, రుషిక్ వర్మ, రుద్రరాజు ఆశ్రిత్ వర్మ, అనీష్ వర్మ కుటుంబ సభ్యులను ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల ఉమ్మడి జడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్, మాజీ ఎంపీ కనుమూరి బాపిరాజు, నర్సాపురం మాజీ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాద్ రాజు బుధవారం బుధవారం చేకూరి సూరిబాబు కుటుంబ సభ్యులను పరామర్శించారు.


-4 లో

# సెప్టెంబర్ 1వ తేదీ నుంచి ఆడపిల్ల పెళ్లికి రూ.20వేలు ఆర్థిక సాయం





**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 28:** జగ్గంపేట నియోజకవర్గ ఆడపిల్లల పెళ్లి సమయంలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా సెప్టెంబర్ 1వ తేదీ నుంచి రూ.20వేలు ఆర్థిక సహాయం చేయనున్నట్లు కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ అన్నారు. స్థానిక పరిణయ ఫంక్షన్ హాల్లో బుధవారం జగ్గంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా అందించే పెళ్లి కానుకకు ప్రతీ మండలంలో ఐదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసి సెలెక్ట్ చేయడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాల నిండిన ఆడపిల్లకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని తెలియజేశారు. అదేవిధంగా ఉద్యోగ కల్పనకు కూడా ఎనిమిది నెలల కాలంలోనే పరిశ్రమలు తీసుకొచ్చి ఉద్యోగ కల్పనకు కృషి చేస్తామన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ నియోజకవర్గంలో రోడ్లు, డ్రైన్లు తదితర అభివృద్ధి కార్యక్రమాలకు రూ.300కోట్లుకు సంబంధించిన నివేదికలను ముఖ్యమంత్రిని కలిసి అందించానని ఆ నిధులు విడుదల చేసేందుకు కొద్ది కాలం పడుతుందన్నారు. అదేవిధంగా జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా పెళ్ళికానుక, మెగా డీఎస్సీ వంటి కార్యక్రమాలు కూడా చేయడం జరుగుతుందన్నారు. గోకులం షెడ్లు నియోజవర్గానికి ఎక్కువగా తీసుకొచ్చే విధంగా కృషి చేస్తానని దివ్యాంగులకు అక్టోబర్ 2వ తేదీన 512 మందికి వారికి కావాల్సిన ఉపకరణాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, చదరం చంటిబాబు, మంగరౌతు రామకృష్ణ, తోట రవి, పరిమి బాబు, కుంచె రాజా, కొత్త కొండబాబు, అడబాల వెంకటేశ్వరరావు, వీర%శీ% రెడ్డి కాశిబాబు, కన్నబాబు, జంపన సీతారామచంద్ర వర్మ, కందుల చిట్టిబాబు, మండల ప్రధాన కార్యదర్శిలు, సర్పంచులు, ఎంపీటీసీలు, యువత అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కొండ రెడ్ల అభివృద్ధి కోసం గ్రామసభలు





**వై రామవరం, పెన్ పవర్, ఆగస్టు 28 :** ప్రభుత్వాల ఆదేశానుసారం కొండరెడ్లు అధికంగా నివసించే గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు గ్రామసభలు నిర్వహించడం జరుగుతోందని ఎంపీడీవో కే బాపన్న దొర తెలిపారు.

మండల పరిధిలో పివిటిజి లు అధికంగా నివసించే గ్రామాలలో ఈనెల 23వ తేదీ నుండి వచ్చే నెల 10వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో తెలిపారు. ప్రధానమంత్రి జన్ జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ ద్వారా గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకంలో పివీటీజీ కులస్తులు నివసించే గ్రామాలలో మౌలిక వసతులు విద్య, వైద్యం, రహదారులు, తాగునీరు, సంపూర్ణ పోషణ, విద్యుత్, ఇతర అవసరముల కోసం గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.వీటి అవసరాలను గుర్తించి పై అధికారులకు మంజూరు కోసం నివేదించడం జరుగుతుందని తెలిపారు. ఈ గ్రామ సభలలో అధికారులు, గ్రామస్తులందరూ వారి యొక్క అవసరాలను గుర్తించి గ్రామసభలలో వెల్లడించాలని కోరారు.

## బషీర్ బాగ్ అమరుల సంస్మరణ సభ



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఆగస్టు 28:** విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా 2000 సంవత్సరంలో బషీరాబాగ్ లో జరిగిన విద్యుత్ సంస్కరణ వ్యతిరేక పోరాటంలో అమరులైన వారి సంస్మరణ సభ పెంటపాడు మండలంమ ప్రజా సంఘాల కార్యాలయంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా బషీరాబాగ్ విద్యుత్ ఉద్యమంలో ప్రాణాలర్పించిన రామకృష్ణ, బాలస్వామి, విష్ణువర్ధన్ రెడ్డిలకు జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా సెక్రటేరియట్ సభ్యులు చింతకాయల బాబూరావు, మండల కార్యదర్శి చిర్ల పుల్లారెడ్డి, సిఐటియు జిల్లా నాయకులు సిరపరపు రంగారావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు జరపాలని కోరారు. వైసిపి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలు తక్షణమే రద్దు చేయాలని, ప్రజల మీద అమలవుతున్న అదనపు భారాలను తగ్గించాలని డిమాండ్ చేశారు. వినియోగదారులకు విపరీతమైన భారం కానున్న విద్యుత్తు మీటర్లు స్మార్ట్ మీటర్లు బిగించడాన్ని విరమించాలని, వైఎస్ఆర్ ప్రభుత్వం అదాని కంపెనీతో విద్యుత్ మీటర్ల కొనుగోలు పై చేసిన ఒప్పందాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ వర్ధంతి సభలో పూడి బాలాజీ కర్రి సత్తిరెడ్డి , రాజేషు, జి. శివ ,పప్పల ప్రభాకర్ ,యం త్రిమూర్తులు కర్రి సత్తిరెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## పి అంకంపాలెం లో అన్న సమారాధన కార్యక్రమం



**జీలుగుమిల్లి, పెన్ పవర్, ఆగస్టు 29:** శ్రీ కృష్ణాష్టమి కళ్యాణం అయిన బుధవారం పి అంకంపాలెం గ్రామంలో ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. పి అంకంపాలెం ఎంపీటీసీ సభ్యులు నాలి శ్రీను మాట్లాడుతూ ఆలయంలో స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి మేళ తాళాలతో తీర్థప్రసాదాలు అందజేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం గ్రామంలో భారీ ఊరేగింపు కార్యక్రమం నిర్వహించమని తెలిపారు. ఈ అన్న సమరాతన కార్యక్రమానికి సమీప గ్రామాల నుండి సుమారు 1500 మంది భక్తులు హాజరయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుద్ధ జగ్గారావు, ఉప సర్పంచ్ పాలగాని నాగరాజు, గ్రామ పెద్దలు లక్ష్మయ్య ,ములకాల జగ్గారావుబీ పాలగాని వెంకయ్య, మామిళ్ళ వెంకటరావు ,నూనె చందద్రావు, ములకాల సుబ్బారావు, మొవ్వ భద్ర రావు , సత్యనారాయణ, మోహన్ రాజు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


## పూజాలమ్మ తల్లిని దర్శించుకున్న జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి



**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 28 :** జగ్గంపేట మండలం గోవిందపురం గ్రామంలో ఆయుర్వేద డాక్టర్ రవి వర్మ నిర్మించిన పూజాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి జగ్గంపేట జనసేన ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ రమేష్ ను సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రవి వర్మ, సుబ్బరాజు, మాదారపు వీరబాబు, సూరపురెడ్డి నరేష్, కాయల మణికంఠ, పాలెం బాబీ, రేవూరి శ్రీనివాస్, తుమ్మల ఫణీంద్ర దుర్గాప్రసాద్, పద్మనాభం, ఎంఎస్ఎన్, కోడినాగల స్వామి, స్వామి మనోజ్ సందక అర్జున్, కమ్మిల సతీష్ పాల్గొన్నారు.

## చేకూరి సూరిబాబు కుటుంబానికి ప్రముఖుల పరామర్శ

- 3 పేజి తరువాయి



కమలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జడ్పిటిసి సభ్యుడు గుంటూరు పెద్దిరాజు కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. రుద్దరాజు శివాజీ రాజు, ఇందుకూరి సీతారామరాజు, శెట్టిబత్తుల సువర్ణ రాజు, పోతుమూడి రామచంద్రరావు, పిల్లి నాగన్న, కారు వెల్లి జోగిరాజు, నెక్కంటి సతీష్, అంబటి సుధాకర్, గంటా గిరిబాబు, తమ్మ నాగమల్లేశ్వరరావు, పోడూరు సాయిబాబా, పోడూరు నాగరాజు, కందికట్ల వెంకటరావు, రుద్రరాజు నరేంద్ర వర్మ, తదితరులు మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు వెంట ఉన్నారు.


## ఘనంగా పైడితల్లమ్మ బోనాల పండుగ....





**కిర్లంపూడి, పెన్ పవర్, ఆగస్టు 28 :** మండలంలోని జగపతినగరం గ్రామంలో పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవాల్లో భాగంగా బుధవారం బోనాల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని బోనాలను ఎత్తుకొని గ్రామ పురవీధుల్లో ఊరేగింపుగా తిరిగి అమ్మవారికి బోనాలను సమర్పించారు. 109 సంవత్సరాల చరిత్ర కలిగిన పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవాల్లో భాగంగా గురువారం అమ్మవారి పండుగను పురస్కరించుకొని అమ్మవారి ఆలయ సమీపంలో రాత్రికి పైడితల్లి అమ్మవారి సంఘం సభ్యుల ఆధ్వర్యంలో మహిళలచే సినీ కోలాటం కార్యక్రమాన్ని ప్రదర్శిస్తారని, చదరం బ్రదర్స్ ఆధ్వర్యంలో అఘోరా పరమేశ్వర్ల కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు చదరం చంటి బాబు, కోడెల నల్లబ్బాయి, శరకనం శివ, చదరం రాజు, గ్రామ పెద్దలు, మహిళలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గొల్లపాలెంలో ఏసురాజుకు శుభాకాంక్షల వెల్లువ





**కాజులూరు,పెన్‌పవర్,ఆగస్టు28:** మండల పరిధిలోని గొల్లపాలెం గ్రామంలో కూటమి నేత గుబ్బల ఏసురాజు పుట్టిన రోజు వేడుకలు వెల్లువలా సాగాయి.బుధవారం ఏసురాజు పుట్టిన రోజు వేడుకలను ఆయన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు.ఆయన పుట్టిన రోజు వేడుకలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి సత్యం హాజరయ్యారు.పలువురు సర్పంచ్‌లు,ఎంపీటీసీలు,అభిమానుల నడుమ వాసంశెట్టి సత్యం ఏసురాజుతో భారీ కేక్ కట్‌చేయించి ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఏసురాజు అభిమానులు, కూటమి నేతలు,అధికారులు,జర్నలిస్టులు తదితరులు గుబ్బల ఇంట సందడి చేశారు.పలువురు కూటమి నేతలు ఆయనకు విషెస్ చెబుతూ ఆయనతో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. పార్టీలకు అతీతంగా గొల్లపాలెంలో జరిగిని ఏసురాజు పుట్టిన రోజు వేడుకలకు ప్రజా ప్రతినిధులు, బంధువులు,ఎంపీటీసీలు,సర్పంచ్‌లు,తదితరులు పెద్ద ఎత్తున హాజరై ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.అలాగే రామచంద్రపురం మంత్రి కార్యాలయంలో గుబ్బల పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.అనంతరం ప్రజా ప్రతినిధులు, అభిమానులు వాసంశెట్టి సత్యం ,ఏసురాజులను ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు దేగల తిరుమల వేణి,భూపతిరాజు వెంకట సూర్యనారాయణ రాజు,యాళ్ల అంజిబాబు,ఎంపీటీసీ దడాల రమేష్,మాజీ జడ్పీ చైర్మన్,గుత్తుల బుల్లిరాజు, మేడిశెట్టి శేషారావు,పెంకే సాంబశివరావు,తోట కృష్ణ,మాజీ సర్పంచ్ పోతురాజు బాబూరావు,వడ్డి శ్రీనివాస్,మాదిరెడ్డి హరి,పేపకాయల బాబ్జీ,వనుం వీరబ్రహ్మం,ములకల శ్రీనివాస్ చౌదరి,మాత నాగరాజు, తాడి చిన్నారెడ్డి,గండి కిషోర్,ములకల సుబ్బారావు చౌదరి,వెంకన్న చౌదరి, పంపన కృష్ణ,ధరణి,చందాల బాబి, చింతపల్లి ప్రసాద్,తదితరులు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.

## కుల ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించిన పిదప జారీ చేయాలి: జేసీ

**తణుకు తాసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జెసి**

**పోడూరు, పెన్ పవర్, ఆగస్టు -28:** కుల ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే జారీ చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ (జెసి)టి.రాహుల్ కుమార్ రెడ్డి అధికారులకు సూచించారు.తణుకు తాహసిల్దార్ కార్యాలయాన్ని బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. దస్త్రాలను పరిశీలించి భద్రతకు ముందస్తు చర్యలను తీసుకోవాలన్నారు. సంవత్సరాల వారీగా, కేటగిరీల వారీగా ఫైల్స్ ను భద్రపరచాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సుమోటాగా జారీ చేస్తున్నా కుల ధ్రువీకరణ పత్రాలకు సంబంధించిన డేటాను పరిశీలించారు. క్షేత్రస్థాయిలో ప్రతి కేసును క్షుణ్ణంగా పరిశీలించి తగిన డేటాను సిద్ధం చేసుకున్న తర్వాతే కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని సూచించారు. ఎలాంటి పొరపాట్లు దొర్లకుండా ఖశ్చితమైన కుల ధ్రువీకరణ పత్రాలను దరఖాస్తుదారులకు సకాలంలో అందజేయాలన్నారు. గ్రామ, వార్డు రెవెన్యూ సిబ్బంది ఇంటింటికి వెళ్లి వారిది ఏ కులమో, ఏ మతమో తెలుసుకొని సుమోటోగా కుల ధ్రువీకరణ పత్రం జారీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. తణుకు మండలంలో 6,520 కుటుంబాలకు కుల దృవీకరణ పత్రాలు జారీ చేయాల్సి ఉండగా, ఇప్పటికే 6,283 కుల దృవీకరణ పత్రాలు జారీకి చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.ఈ తనిఖీ సందర్భంలో తణుకు తాసిల్దార్ డి వి ఎస్ ఎస్ అశోక్ వర్మ, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## అన్నా క్యాంటీన్లో రుచి, శుచికరమైన ఆహార పదార్థాలు: జేసీ

తణుకులో అన్నా క్యాంటీన్ పరిశీలించిన జేసీ



**పోడూరు, పెన్ పవర్, ఆగస్టు -28:** రాష్ట్ర ప్రభుత్వం అన్నా క్యాంటీన్లను ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిందని రుచి, శుచికరమైన పదార్థాలను ప్రజలకు అందించేలా పునః ప్రారంభించిందని జిల్లా జాయింట్ కలెక్టర్ (జెసి) టి రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. తణుకు పట్టణం సొసైటీ రోడ్డులో ఏర్పాటుచేసిన అన్నా క్యాంటీన్ ను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆహారం తీసుకుంటున్న వారితో మాట్లాడుతూ ఆహార పదార్థాలు ఎలా ఉంటున్నాయి, మీరు ఏ ప్రాంతం నుండి వచ్చారు, ఈ పథకం ఉపయోగంగా ఉందా అని ఆరా తీశారు. ఈ సందర్భంలో కొందరు మాట్లాడుతూ మాలాంటి పేదవారికి అతి తక్కువ ధరతో అల్పాహారం, భోజనం అందించడం ద్వారా ప్రభుత్వం ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. అలాగే గతంలో సంపాదించిన భాగంలో ఎక్కువ భాగం తినడానికే ఖర్చు అయిపోయేదని, ఇప్పుడు రోజు మొత్తంలో 15 రూపాయలు ఖర్చు చేస్తే తినడానికి సరిపోతుంది అని, మాకు డబ్బు కూడా బాగా ఆదా అవుతుంది అని తెలిపారు. ఆహార పదార్థాలు రుచిగా ఉన్నాయని, వివిధ ప్రాంతాల నుండి పనుల నిమిత్తం పట్టణానికి వస్తూ ఉంటామని అన్న కాంటీన్ ద్వారా మా ఆకలి తీరుతుందని సంతోషాన్ని వ్యక్తం చేస్తూ జిల్లా జాయింట్ కలెక్టర్ కు తెలిపారు. క్యాంటీన్ నిర్వాహకులతో జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ క్యాంటీన్ లోపల, బయట పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వంట పాత్రలు శుభ్రంగా క్లీన్ చేయించాలని, లేనిపక్షంలో ఆహారం కలుషితమై అనారోగ్యానికి దారితీస్తుందన్నారు. చేతులు కడుగుకునే ప్రాంతం ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచాలని, ఈగలు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తణుకు తాహసిల్దార్ డి వి ఎస్ ఎస్ అశోక్ వర్మ, మున్సిపల్ ఇంజనీర్ రెడ్డి, మండల స్థాయి అధికారులు, తదితరులు ఉన్నారు.

# యుటిఎఫ్ సేవలు అమూల్యం

- మండల టిడిపి అధ్యక్షుడు ముదునూరి వెంకట్రాజు.





**ఆత్రేయపురం పెన్ పవర్ ఆగస్టు 28:** ఉపాధ్యాయ వర్గానికి యుటిఎఫ్ సేవలు నిరుపమానమైనవని, అమూల్యమైనవని ,ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు అలుపెరగని పోరాటం యుటిఎఫ్ చేస్తుందని మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకట్రాజు (గబ్బర్ సింగ్) అన్నారు .యుటిఎఫ్ మండల శాఖ ముద్రించిన గ్రేడింగ్ రిజిస్టర్ లను బుధవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుటిఎఫ్ అనేక పోరాటాల ద్వారా ,ఉద్యమాల ద్వారా ఉపాధ్యాయ ,ఉద్యోగ కార్మిక, పెన్షనర్లకు అనేక ప్రయోజనాలు చేకూర్చిందని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎస్. జ్యోతిబసు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో యుటిఎఫ్ నిర్మాణాత్మకమైన పాత్ర పోషిస్తుందని అన్నారు.మండల శాఖ ముద్రించిన గ్రేడింగ్ రిజిస్టర్లు ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగకరమని రాష్ట్ర కౌన్సిలర్ ఎస్. వి.వి.ఎన్ .ఎస్ ప్రసాద్ అన్నారు. అనంతరం మండల శాఖ ఆధ్వర్యంలో శ్రీ ముదునూరి వెంకట రాజుకి కృతజ్ఞతాపూర్వక అభినందనలు తెలియజేస్తూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సంక్షేమ పథకం సహ కార్యదర్శి కొప్పిశెట్టి శ్రీనివాస్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు టి. రామకృష్ణ,సిహెచ్. సుధాకర్ బాబు, సహాధ్యక్షులు ఎం. సురేష్ బాబు ,కోశాధికారి కదలి ప్రసాద్, ఆఫీస్ బ్యారర్స్ శ్యామ్, వాసుకీ, ఆర్ వి వి సత్యనారాయణ ,కె.వి. సత్యనారాయణ, కారింకి ప్రసాద్ ,చిప్పాడ సత్యనారాయణ ,సాయిరాం, రవి,అద్దేపల్లి సురేష్ ,కొండేపూడి ప్రసాద్, త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు

# ఓవర్ హెడ్ ట్యాంక్ కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నెహ్రూ



**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 28:** జగ్గంపేట మండలం జె.కొత్తూరులో రూ.24లక్షలతో ఏర్పాటు చేసే నూతన ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ శంకుస్థాపన చేశారు. తొలుత ఎమ్మెల్యేకు నాయకులు, కార్యకర్తలు పూలమాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్తూరులో ఒక మంచినీరు ట్యాంకు ఉండగా అది గ్రామానికి సరిపోకపోవడంతో మళ్లీ 30వేల లీటర్ల సమర్థ్యం గల రెండవ ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, చల్లా రామ్మూర్తి, చింతల తాతబ్బాయి, కేశిరెడ్డి శ్రీను, చింతల కన్నారావు, మండల టిడిపి మహిళా అధ్యక్షురాలు నకిరెడ్డి సూర్యవతి, సర్పంచ్ నకిరేడ్డి నాగేశ్వరావు, ఎంపీటీసీ మడగల పెద్దకాపు ,వైస్ ప్రెసిడెంట్ సైనం శ్రీను, దంట పెద్దకాపు జేఈ, కాంట్రాక్టర్, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడు నిర్ణయం అభినందనీయం.జయ్యవరపు

- పలువురు ఆర్యవైశ్య నాయకులు హర్షణీయం.



**టి నర్సాపురం, పెన్ పవర్, ఆగస్ట్ 28:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీరామమూర్తి బుధవారం మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వం చేపట్టి మూడు నెలలు కాకముందే రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలుచేపట్టారని ఏ ప్రభుత్వం వారు చేపట్టని పనులు చంద్రబాబు నాయుడు చేసి అందరి మన్ననలు పొందునారన్నారు. అన్న క్యాంటీన్ ఏర్పాటుచేసి కేవలం ఐదు రూపాయలకే భోజన ఏర్పాటు తో ఎంతోమంది ప్రజలకు ఆకలి తీర్చిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. అలాగే రాష్ట్రంలో ఆలయ అర్చకుల వేతనాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 15 వేల రూపాయలకు పెంచింది. ప్రస్తుతం వారికి నెలకు 10 వేల జీతం లభిస్తుంది. ఈ మేరకు అర్చకుల వేతనం పంపు పై సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.అదేవిధంగా ఆలయ ధూప దీప నైవేద్యాలకు నెల నెలా ఇచ్చే 5 వేల రూపాయలను పది వేలకు పెంచారు. నాయీ బ్రాహ్మణులకు ఇచ్చే కనీస వేతనాన్ని 25 వేలు పెంచడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఆర్య వైశ్యులు కుల దేవతగా కొలుచుకునే శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ చేసుకున్న రోజున అధికారికంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం తరఫున దేవాదాయ శాఖ వారికి సూచించడం పట్ల పలువురు ఆర్యవైశ్యులు హర్షం వ్యక్తం చేశారు. గతంలోఈ విషయంపై ఆర్యవైశ్య సోదరులు చంద్రబాబు నాయుడు దగ్గరికి తీసుకు వెళ్లిన విషయం కూడా ఆయన ప్రకటించడంపై అభినందనీలని రాష్ట్ర తెలుగుదేశ పార్టీ కార్యదర్శి జయ్యవరపు శ్రీరామమూర్తి అన్నారు. ఈ సందర్భంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు దేవాదాయ శాఖ మంత్రి వారికి ఆర్యవైశ్య సంఘం వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# అనధికార వసతి గృహంలోని విద్యార్థులను ప్రభుత్వ వసతి గృహాలకు తరలింపు



**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 28:** కాకినాడ జిల్లా గండేపల్లి మండలం కె.నాయకంపల్లి గ్రామంలో అవర్ ఫాదర్స్ హెూం మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అనధికార వసతి గృహాన్ని అధికారులు గుర్తించారు. ఈ మేరకు గండేపల్లి తహసిల్దార్ ఆర్.శ్రీనివాస్, సిడిపిఓ ఎం.పూర్ణిమ, జిల్లా బాలల సంరక్షణ కౌన్సిలర్ బి.దుర్గారాణి బుధవారం ఉదయం నాయకంపల్లి లోని వసతి గృహానికి చేరుకుని అక్కడ పరిస్థితిని సమీక్షించారు. వసతి గృహంలోని పిల్లలతో మరుగుదొడ్లు పరిశుభ్రం చేయించడం, హాస్టల్లో ఇతర పనులు, వ్యక్తిగత పనులు చేయించడాన్ని గుర్తించామన్నారు. కాకినాడ జిల్లాలోని అనధికార వసతిగృహాల్లో ఇబ్బందులు పడుతున్న విద్యార్థులను గుర్తించి వారిని తక్షణమే సోషల్ వెల్ఫేర్ వసతి గృహాలకు తరలించాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి నుంచి ఆదేశాలు అందాయన్నారు. దీనిలో భాగంగా ఇక్కడ వసతి పొందుతున్న 18 మంది విద్యార్థుల్లో ముగ్గురు ఇంటికి వెళ్ళగా 15 మంది ఉన్నారన్నారు. ముగ్గురు పాఠశాలలో ఉండిపోవడం వల్ల వారిని సాయంత్రం తీసుకువస్తామని అక్కడే ఉన్న 12 మందిని జగ్గంపేట తీసుకువచ్చి పదిమంది అబ్బాయిలను సోషల్ వెల్ఫేర్, ఇద్దరు అమ్మాయిలను బీసీ వెల్ఫేర్ కు అప్పగించడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ విషయాన్ని తల్లిదండ్రులకు కూడా తెలియజేయడం జరిగిందని వెల్లడించారు. ఈ విద్యార్థులకు జగ్గంపేట హాస్టల్లో అన్ని వసతులు కల్పించి జగ్గంపేట ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ విద్యార్థుల వివరాలను సోషల్ వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్ పెట్ట ప్రభాకర్ కు అందజేయడం జరిగింది. విద్యార్థులను ఇబ్బందులకు గురి చేసే అనధికార వసతి గృహాల యాజమాన్యాలపై చర్యలు తప్పవని సిడిపిఓ పూర్ణిమ హెచ్చరించారు..

# ఘనంగా పూజాలమ్మ విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం





**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 28:** జగ్గంపేట మండలం గోవిందపురం గ్రామ శివారు పూజాలమ్మ తల్లి వనదేవత అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం నూతన ఆలయ ప్రారంభోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ ప్రతిష్ట మహెూత్సవాన్ని అవతార్ శ్రీ వేధానంద సరస్వతీ గురువు గొట్టేముక్కల సూర్యనారాయణ వర్మ చేతుల మీదుగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం వారిని ఆలయ కమిటీ వారు ఘనంగా సత్కరించి వేద పండితుల ఆశీర్వాదం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ 200 సంవత్సరాలుగా ఉన్న ఈ ఆలయం స్థానంలో నూతనంగా అమ్మవారికి ఆలయం నిర్మించడం శుభపరిణామన్నారు. అదేవిధంగా గొట్టిముక్క సూర్యనారాయణ వర్మ ఈ ఆలయ నిర్మాణం కోసం కృషిచేసి పూర్తి చేసిన ఘనత ఆయనకే చెందుతుందన్నారు. రెండు ఎకరాల పొలం కూడా అమ్మవారికి అందించారన్నారు. ఆయన పూర్వీకుల ద్వారా సంక్రమించిన వైద్యాన్ని అందరికీ అందిస్తూ ఈరోజు గొప్ప పేరు ప్రఖ్యాతలతో పాటు ఉచితంగా అందరికీ ఆరోగ్యాన్ని అందించేందుకు అనేక మూలికలతో అనువంశిక వైద్యం అందిస్తున్న ఆయన అమ్మవారి ఆశీస్సులతో మరెంతో మందికి వైద్య సేవ చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణకర్త వర్మ మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి పుట్టి పెరిగిన ఊరికి రుణం తీర్చుకోవాలన్న ఉద్దేశంతో ఈ గుడి నిర్మాణానికి సహాయ సహకారాలు అందించామని సంతానం లేనివారుఈ అమ్మవారి దర్శనం చేసుకుని సంతానం కోరుకుంటే సంతానం కలుగుతుందని ప్రతి సంవత్సరం అమ్మవారి జాతర స్వయంగా నేనే జరిపిస్తానని వర్మ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కందుల చిట్టిబాబు, కమ్మిల వెంకటేశ్వరరావు, జీవివి సుబ్బరాజు (నాని రాజు) తదితరులు పాల్గొన్నారు.


# క్రాప్ లైఫ్ విధానంపై శిక్షణ




**పెద్దాపురం, పెన్ పవర్, ఆగస్ట్ 28 :** క్రాప్ లైఫ్ విధానంపై శిక్షణా కార్యక్రమం మండల పరిధిలోని కట్టమూరు గ్రామంలో గల రైతు సేవా కేంద్రంలో బుధవారం నిర్వహించారు. పెద్దాపురం ఏడిఏ నల్లి దైవకుమార్ ఆధ్వర్యంలో సబ్ డివిజన్ పరిధిలో గల విఏఏలు, విహెచ్ఏలకు నిర్వహించిన ఈ శిక్షణా కార్యక్రమంలో డిఆర్ సీ డిడిఏ బి.వి.ఎస్.సి. హరి మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఉన్న విఏఏలు, విహెచ్ఏలు క్షేత్రస్థాయిలో వ్యవసాయ, ఉద్యాన పంటల్లో ఉండే చీడ పురుగులు, తెగుళ్లను ఫోటోలు తీసి యాప్ లో నమోదు చేయాలని తెలిపారు. ఏ గ్రామంలో అయితే వీటి ఉధృతి ఎక్కువగా ఉందో అక్కడకి నేరుగా శాస్త్రవేత్తలు పర్యటించి తగిన సూచనలు, సలహాలు అందిస్తారన్నారు. ఏపిసిఎన్ఎఫ్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ జె. ఎలియజర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంతో మన ఆరోగ్యంతో పాటు పర్యావరణాన్ని కూడా కాపాడుకోవచ్చని అన్నారు. శత్రు పురుగుల సంహరణతో పాటు మిత్ర పురుగుల సంరక్షణ కూడా ఎంతో అవసరమని, అలాగే ప్రకృతి వ్యవసాయంలో తయారుచేసిన కషాయాల ద్వారా అత్యంత విషపూరితమైన పురుగుమందుల వాడకం తగ్గించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ సి ఏడిఏ భ్రమరాంబ, పెద్దాపురం, కిర్లంపూడి మండల వ్యసాయాధికారులు కొమ్మూజు సంజయ్ కుమార్, జె. అమృత, ఏఈఓ ఎన్.వి.వి. ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వర స్వామి వారికి కేజీ 900 గ్రాముల వెండి కవచం





**ఆత్రేయపురం పెన్ పవర్ అగస్ట్ 28:** కోనసము తిరుమల తిరుపతి గా ప్రసిద్ధిగాంచిన శ్రీ కలియుగ వెంకటేశ్వర స్వామి అలివేలు మంగ పద్మావతి సమేతంగా కొలువైవల్లో వాడపల్లి క్షేత్రానికి వేలాదిగా భక్తులు తల్లి వస్తున్నారు.ఆలయ సన్నిధిలో ఉన్న శ్రీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానం లో వేంచేసియున్న శ్రీ గణపతి స్వామి వారికి రాజమహేంద్ర వరానికి చెందిన జల్లేపల్లి సురేష్ బాబు దంపతులు పమిడికుల గోత్రస్తులు శ్రీ విఘ్నేశ్వర స్వామి వారికి కేజీ 900 గ్రాముల వెండి కవచమును బుధవారం ఆలయ అర్చకులకు అందజేశారు. స్వామివారి వెండి కవచానికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఆ దంపతులను వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందించి విఘ్నేశ్వర స్వామి చిత్రపటాన్ని అందజేస్తారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి

పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప



**పెద్దాపురం, పెన్ పవర్, ఆగస్ట్ 28 :** ప్రస్తుత వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ఆదేశించారు. మండల పరిధిలోని చదలాడ గ్రామంలో కొనసాగుతున్న వైద్య శిబిరాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. గ్రామాల్లో జరుగుతున్న ఫీవర్ సర్వే, వైద్య శిబిరాల ద్వారా అందుతున్న సేవలపై ఆరా తీశారు. ప్రజలు రోగాల బారిన పడకుండా ముందస్తుగానే ప్రతీ కుంటుబానికి పరీక్షలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాగాల ఉమామహేశ్వరరావు, మొయిళ్ల కృష్ణమూర్తి, కేదారి నల్లబాబు, తదితరులు పాల్గొన్నారు.

# జగ్గంపేటలో క్యాన్సర్ పై అవగాహనా ర్యాలీ



**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 28:** కమ్యూనిటీ పారామెడిక్స్, ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పియంపి అసోసియేషన్) జగ్గంపేట, గండేపల్లి మండలాల ఆధ్వర్యంలో బుధవారం జగ్గంపేట లో క్యాన్సర్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని కాకినాడ కు చెందిన మెడికవర్ హాస్పిటల్ క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ పృథ్వీరాజ్ ప్రారంభించారు. తొలుత జగ్గంపేట షాదీఖానా లో మండల అధ్యక్షులు షేక్ నూరుద్దీన్ భాష అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. డాక్టర్ పృధ్వీరాజ్ మాట్లాడుతూ నేడు ప్రజలను ఎంతో ఇబ్బంది పడుతున్న ప్రమాదకర వ్యాధులలో ఒకటైన క్యాన్సర్ పై ప్రజలకు అవగాహన కల్పించుటకు పీఎంపీ సభ్యులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. క్యాన్సర్ ను తొలి దశలో గుర్తిస్తే చికిత్స సులభమన్నారు. పీఎంపీలు గ్రామాల్లో ప్రజలకు హెచ్పీవి వ్యాక్సిన్ ఉపయోగం గురించి వివరించాలని సూచించారు. అసోసియేషన్ రాష్ట్ర మీడియా సెల్ కన్వీనర్, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లు ప్రతి ఒక్కరూ చేయించుకోవాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, ధూమపానం, మద్యపానం తీసుకోకుండా జాగ్రత్తల పాటిస్తూ ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు. అనంతరం వాతావరణ కాలుష్యం, ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. షాదీఖానా నుండి మెయిన్ రోడ్ మీదుగా పంచాయతీ ఆఫీస్ వరకూ ఈ ర్యాలీ జరిగింది. డాక్టర్ పృధ్వీరాజ్ ను సభ్యులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా అధ్యక్షులు కేఎస్ ప్రసాద్, జిల్లా కార్యదర్శి ఎండి తానీషా, మండల కార్యదర్శి జగతా బాబ్జీ, కోశాధికారి ఎ.రమణ, గౌరవ అధ్యక్షులు టీఎస్ మూర్తి, డి.సుబ్బారావు, వలీషా, కుమార్, పీ.గణేష్, కే.కృష్ణ, పీ.శివ, ఎమ్.జగదీష్ సభ్యులు పాల్గొన్నారు.

# జగ్గంపేట ఫైర్ స్టేషన్ నంబర్ తాత్కాలికంగా నిలుపుదల

**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 28:** జగ్గంపేటలో ఉన్న అగ్నిమాపక కేంద్రం ల్యాండ్ లైన్ ఫోన్ నెంబర్ తాత్కాలికంగా నిలుపుదల చేస్తున్నట్లు జగ్గంపేట ఫైర్ స్టేషన్ ఆఫీసర్ శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు. జగ్గంపేట అగ్నిమాపక కేంద్రం టెలిఫోన్ కు ఫైబర్ నెట్ అప్డేట్ చేయడం వల్ల ప్రస్తుతం ఈ నెంబర్ పనిచేయదన్నారు. ఎటువంటి ప్రమాదం జరిగిన 94411 44418, 94936 52846, 92906 64494 నెంబర్లను సంప్రదించాలన్నారు.

# వైభవంగా ముసలమ్మ తల్లి సంబరం





**పెద్దాపురం, పెన్ పవర్, ఆగస్ట్ 28 :** కోరిన కోర్కెలు తీర్చే గ్రామదేవతగా ప్రసిద్ధిగాంచిన పెద్దాపురం మండలం పులిమేరు గ్రామంలో కొలువైన ముసలమ్మతల్లి సంబరం బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. ఏటా నిర్వహించే అమ్మవారి జాతర మహెూత్సవాల్లో భాగంగా వేకువజామునుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, గరగల నృత్యాలు, మ్యూజికల్ నైట్ వంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అమ్మవారి సంబరానికి పులిమేరు, గోరింట, గుడివాడ, దివిలి, చంద్రమాంపల్లి, చదలాడ, ఉలిమేశ్వరం గ్రామాలతోపాటు పరిసర గ్రామాలకు చెందిన అధిక భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం రెండు గంటల నుంచి ప్రారంభమైన సంబర ఉత్సవంలో భాగంగా ఆయా దేవతామూర్తుల బళ్ళ వేషాలు, గరగలాట, తదితర కార్యక్రమాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

# శ్రీప్రకాష్ లో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం





**పెద్దాపురం, పెన్ పవర్, ఆగస్టు 28 :** పెద్దాపురం పట్టణ పరిధిలోని స్థానిక రామారావుపేటలో గల శ్రీ ప్రకాష్ సినర్జీ పాఠశాలలో ప్రథమ భారతీయ భాషా శాస్త్రవేత్త, తెలుగు వెలుగు గిడుగు వేంకట రామ్మూర్తి జయంతి సందర్భంగా మాతృ భాషాదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో గురు సహస్రావధానిగా పేరుగాంచిన డాక్టర్ కడిమెళ్ళ వరప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతృమూర్తిపై ఎంత ప్రేమ చూపిస్తామో అలాగే మాతృభాషపై కూడా అంతే ప్రేమ చూపించాలన్నారు. తెలుగు భాషలో ప్రతీ ఒక్క పదాన్ని స్పష్టంగా పలికే ఏ యాసైనా ఈ భాషలో కలిసిపోతుందని అన్నారు. శ్రీ ప్రకాష్ విద్యాసంస్థలు తెలుగుభాషకు పెద్ద పీట వేస్తూ తెలుగుభాషను బ్రతికిస్తున్నాయని ప్రశంసించారు. పాఠశాల అకడమిక్ కోఆర్డినేటర్ యన్. ప్రశాంతి మాట్లాడుతూ భాషను నేర్చుకోవడం చాలా కష్టమని, కమ్మనైన తెలుగు భాషను రక్షించుకోవలసిన బాధ్యత మన అందరిపైన ఉందన్నారు. పాఠశాల సీనియర్ ప్రిన్సిపాల్ యమ్.వి.వి.యస్. మూర్తి మాట్లాడుతూ తెలుగుభాషలో ఎంతో పద సంపద ఉందని సామెతలు, జాతీయాలు ఇలా మరెన్నో ప్రక్రియలు ఉన్నాయని విద్యార్థులు ప్రతీరోజూ ఒక కొత్తపదం, వారానికి ఒక పద్యం నేర్చుకోవాలని అప్పుడే తెలుగు భాష ఎప్పుడూ అజరామరంగా ఉంటుందని అన్నారు. పాఠశాల డైరెక్టర్ సిహెచ్. విజయ ప్రకాష్ మాట్లాడుతూ తెలుగు భాషలో ఎన్నో మంచి మంచి పుస్తకాలు, మరెన్నో నీతి శతకాలు ఉన్నాయని వాటిని విద్యార్థులు వీలు దొరికినప్పుడు చదువుతూ ఉండాలని, కనీసం తెలుగు వార్తాపత్రిక అయినా తరచుగా చదువుతూ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఆలపించిన పద్యాలు, అలాగే తెలుగు గేయాలు, నృత్యాలు, సామెతలు, శ్రీశ్రీ ఖండికలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజర్ పి. రామకృష్ణ, ప్రముఖ న్యాయవాది పైడిపల్లి సూర్యనారాయణమూర్తి (చిన్ని), పెద్దాపురం, సామర్లకోట, కాకినాడ ప్రాంతాలకు చెందిన సాహితీవేత్తలు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# కుల ధ్రువీకరణ పత్రాల జారీలో తప్పులుండకూడదు

జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశం





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఆగస్టు 28:**కుల ధ్రువీకరణ పత్రాల జారీలో తప్పులకు తావులేని విధంగా రికార్డులను సిద్ధం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశిం చారు. సుమోటో కుల ధ్రువీకరణ పత్రాల జారీ పరిశీలనలో భాగంగా బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తాడేపల్లిగూడెం తహశీల్దార్ కార్యాల యాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వంలో వీఆర్వోలు ఎంక్వయిరీ చేసి తిరస్కరించిన పత్రాలను పరిశీలించారు. చనిపోయిన వారి కుల ధ్రువీకరణ పత్రాలను తిరస్కరించకుండా వారి ఫ్యామిలీ మెంబర్లకి అందజేయాలని సూచించారు. ఒక వార్డు నుండి వేరొక వార్డు కానీ లేక వేరే ప్రాంతానికి గాని వెళ్ళినవారు ఉంటే వారికి సంబంధించిన కుల ధ్రువీకరణ పత్రాలను తిరస్కరించకుండా

ఆ ప్రాంతానికి చెందిన వీఆర్వోలను సంప్రదించి వారి ద్వారా వివరాలను సేకరించి సమగ్ర నిర్ధారణ చేసి వారికి అందజేయా లని ఆయనన్నారు.

ఎస్టీ కులాలకు చెందినవారు ఉంటే చదువుకునే పిల్లలు రికార్డులు, గతంలో తాహసిల్దార్లు ఇచ్చిన ధ్రుపత్రాల ఆధారంగా విచారణచేసిన తర్వాతే జారీ చేయాలన్నారు. అనంతరం పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలని, 34, 36 వార్డుల్లో క్షేత్రస్థాయిలో సుమోటో కుల ధ్రువీకరణ పత్రాలు జారీపై తనిఖీలు నిర్వహించారు. లబ్ధిదారులతో స్వయంగా ఆయన మాట్లాడి వివరాలను రాబట్టారు. కులధ్రువీకరణ పత్రాలు జారీలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా ఉండాలన్నారు. చిన్న పొరపాటు జరిగినా లబ్ధిదారులు నష్టపోతారని ఆయన సూచించారు. కుల ధ్రువీకరణ పత్రం జారీ విషయంలో ఖచ్చితమైన నిర్ధారణ చేసిన తర్వాతే లబ్ధిదారునికి అందజే యాలని జిల్లా జాయింట్ కలెక్టర్ చెప్పారు.

ఈయన వెంట తహసిల్దార్ ఎం.సునీల్ కుమార్, ఆర్.ఐ ప్రభు, వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# ఉపాధి హామీ సిబ్బందితో ఎంపీడీవో సమావేశం




**వై రామవరం, పెన్ పవర్,ఆగస్టు 28 :** మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రతి వ్యక్తికి వందరోజుల పని దినాలు కల్పించాలని ఎంపీడీవో కే. బాపన్న దొర బుధవారం జరిగిన సమావేశంలో సిబ్బందిని ఆదేశించారు.

ప్రతి పంచాయతీలో ఉపాధి కూలీలను పెంచాలని, ప్రతి గ్రామంలో పనులు కల్పించాలని, విధిగా ఎన్ఎంఎంఎస్ ద్వారా అటెండెన్స్ వెయ్యాలని, క్లోజర్ ఆఫ్ వర్క్స్ పూర్తి చేయాలని అన్నారు. అమృత సరోవర్ పనులు త్వరిత గతిన పూర్తి చెయ్యాలని, ఫారం పాండ్ వర్క్స్ పూర్తి చేయాలని, కమ్యూనిటి సోక్ ఫిట్స్ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సాయిబాబా, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# నెలాఖరుకల్లా లక్ష్యాలు పూర్తిచేయాలి



**కరప, పెన్ పవర్, ఆగస్టు 28:** ఈ నెలాఖరునాటికి కౌలుగుర్తింపుకార్డులు ( సీసీఆర్సీ) మంజూరు, ఈక్రాపు నమోదు నూరుశాతం పూర్తిచేయాలని తహసీల్దార్ పిండి వెంకటగోపాలకృష్ణ సూచించారు. స్థానిక మండల ప్రజాపరిషత్ సమావేశమందిరంలో బుధవారం వీఆర్వోలు, వీఏఏలు,ఏఈఓలతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ఎంఏఓ ఏవీ రాజేష్ తో కల్సి ఈ క్రాపు నమోదు, సీసీఆర్సే కార్డులు మంజూరుపై సమీక్షజరిపి, ఆయన మాట్లాడారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రభుత్వం ఇచ్చే పరిహారం కౌలురైతులకు కూడా అందాలంటే తప్పనిసరిగా కౌలుగుర్తింపు కార్డులు ఉండాలన్నారు. ప్రభుత్వమిచ్చే రాయితీలు పొందాలన్నా, పండించిన పంటను మద్దతుధరకు అమ్మకాలు జరపాలన్నా రైతులు, కౌలురైతుల పేరిట ఈక్రాపు నమోదు చేసి ఉండాలన్నారు. రైతులు, కౌలురైతులకు ఇబ్బందులులేకుండా నిర్దేశించిన లక్ష్యాలు పూర్తిచేయాలన్నారు. మండలంలో సీసీఆర్సీ కార్డులు 4,900 మంది కౌలురైతులకు ఇవ్వాల్సి ఉండగా 4,367 మందికి ఇవ్వడం జరిగిందన్నారు. 14,026 ఎకరాల్లో ఈ క్రాపు నమోదు చేయాల్సి ఉండగా ఇంతవరకు 11,120 ఎకరాల్లో పూర్తి చేశారన్నారు. ఈసందర్భంగా గ్రామాలవారీగా వీఆర్వోలు, వీఏఏలతో సమీక్ష జరిపి, సూచనలిచ్చారు. సీసీఆర్సీ కార్డులివ్వడంతో ఇబ్బందులు తలెత్తితే రైతులను కల్సి 11 నెలల కాలపరిమితికి కౌలుకార్డులు ఇవ్వడం జరుగుతోందని, దీనివల్ల సొంతభూమి కల రైతులకు చట్టపరంగా ఎటువంటి సమస్యలు ఉండవని తెలియజెప్పి సీసీఆర్సీ కార్డులు. ఈక్రాపు నమోదు పూర్తిచేయాలన్నారు. తర్వాత తహసీల్దార్ వెంకటగోపాలకృష్ణ, మండల సర్వేయర్ ఈ రామకృష్ణ, ఆర్ఐ పేపకాయల మాచరావులు వీఆర్వోలు, సర్వేలతో సమావేశమై మండలపరిధిలో శ్మశానవాటికలు లేని, డంపింగ్ యార్డులు లేని గ్రామాలను గుర్తించి, అక్కడ అవసరమైన స్థలాల సమీకరణకు తీసుకోవాల్సిన చర్యలపై తహసీల్దార్ చర్చించి, సూచనలిచ్చారు. ఆయా గ్రామాల్లో ప్రభుత్వస్థలాలు లేకపోతే ప్రైవేటువ్యక్తులనుంచి మార్కెట్ రేట్ ప్రకారం భూమిని సేకరించాలని తహసీల్దార్ వెంకటగోపాలకృష్ణ సూచించారు.

# విద్యుత్ సరఫరాకు అంతరాయం

**కాజులూరు,పెన్‌పవర,ఆగస్టు28:**మండల పరిధిలోని పలు గ్రామాల్లో శుక్రవారం విద్యుత్తు సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఎలక్ట్రికల్ ఆపరేషన్ ఏపీఈపీడీసీఎల్ కాకినాడ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్.ఉదయ భాస్కర్ తెలియజేశారు.33/11కేవీ కుయ్యేరు సబ్ స్టేషన్ పరిధిలోని 11కేవీ దుగ్గుదుర్రు ఫీడర్ పిరిధిలోని పలు గ్రామాలకు ఉదయం 8గంటలనుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతోందన్నారు.ఈ నెల 30న దుగ్గదురు,దుగ్గుదుర్రు పాటి,మేకలగరువు, కుయ్యేరు, ఉప్పుమిల్లి ,చింతల్లంక,రేగుబడవ గ్రామాలకు సరఫరా నిలిచిపోతుందన్నారు. అలాగే 11కేవీ ఇండస్ట్రీ యల్ ఫిడర్ పరిధిలోని1.దుగ్గుదుర్రు 2.కుయ్యేరు 3.ఉప్పుమిల్లి 4.పల్లిపాలెం ఆక్వా, ఇండస్ట్రీయల్ ఏరియాలకు ట్రీ ట్రిమ్మింగ్, లైన్ల మరమత్తులలో భాగంగా సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ అధికారులు మీడియాకు తెలిపారు.కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# కేంద్ర మంత్రి వర్గం ఆమ్మెద ముద్ర

- మండల జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి



**వి.ఆర్.పురం పెన్.పవర్.ఆగసు. 28:**పోలవరం జాతీయ ప్రాజెక్టు,కు పూర్తి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం క్యాబినెట్,లోఆమోదం తెలపడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ద్వారానే సాధ్యం,మైనదని,మండల జడ్పిటిసి వాళ్ళరంగారెడ్డి అన్నారు.రాష్ట్ర ప్రజలశ్రేయస్సు కోసం చిత్త శుద్ధితో పని చేస్తూ రాష్ట్రానికి నిధులు సమకూరుస్తున్నారని.హర్షం వ్యక్తం చేశారు.కేంద్ర మంత్రివర్గం ఆమోదముద్రవేయడంతో పోలవరం నిర్వాసితులు సమస్యలు తీరతాయని,అన్నారు. పోలవరం అంశంపై ఇప్పటికే ప్రధాని మోదీ,కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్,జలశక్తి మంత్రి,ద్వారా పలుమార్లు చర్చలు జరిపి,నిధులు సాధించారని,ఒక ప్రకనలో మీడియాకు తెలిపారు.

# ఎమ్మెల్యే దంపతులకు ఘన సన్మానం



**గంగవరం, పెన్ పవర్, ఆగస్టు 28:**రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి, తెలుగు యువత అధ్యక్షుడు భాస్కర్ దంపతులను బుధవారం స్థానిక దైవ సన్నిధి రిలాక్స్ సెంటర్ లో దైవ సేవకులు ఘనంగా సన్మానించారు. దైవ సన్నిధి రిలాక్స్ సెంటర్ అధినేత మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు బిత్తరి సంతోష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్మాన సభకు రాష్ట్ర పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు బిషప్ ప్రతాప్ సిన్హా, కార్యదర్శి బిషప్ డేనియల్ పాల్ ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే దంపతులను ప్రత్యేకంగా సన్మానించి ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు .ఈ కార్యక్రమంలో పాస్టర్స్ ఫెలోషిప్ నాయకులు చంటిబాబు, ఐజాక్, శామ్యూల్, శామ్యూల్, కృపారావు, రాబర్ట్ సింగయ్య, తిమోతి పదకొండు మండలాలకు చెందిన పాస్టర్స్ పాల్గొన్నారు.

# మరుగుదొడ్ల ఫోటోలు నుండి ఉపాధ్యాయులకు విముక్తి కల్పించాలి -యుటిఎఫ్ కూనవరం



**కూనవరం,పెన్ పవర్,ఆగస్టు 28.** విద్యాలయాలలో ఉన్న మరుగుదొడ్ల ఫోటోలు తీసే బాధ్యత నుండి ఉపాధ్యాయులకు విముక్తి కల్పించాలి.యుటిఎఫ్ కూనవరం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మండల విద్య వనరులు కేంద్రంలో బుధవారం నాడు కంప్యూటర్ ఆపరేటర్ సత్యవతి కి మరుగుదొడ్ల ఫోటోలు బాధ్యత నుండి విముక్తి కల్పించాలని మెమోరాండం అందజేశారు.అనంతరం మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎ నాగేశ్వరరావు,పి కన్నారావు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బోధనేతర పనులు రద్దు చేసి బోధనకు మాత్రమే పరిమితం చేయాలని, మరుగుదొడ్ల ఫోటోలు బాధ్యత నుండి తక్షణమే తొలగించి,ఫోటోలు బాధ్యత ఎస్ యం సి చైర్మన్,సభ్యులు,గ్రామ సచివాలయం అసిస్టెంట్ లకు బాధ్యత అప్పజెప్పాలని అన్నారు.ప్రతి రోజు సాయంత్రం 3 గంటల నుండి 3.30 నిమిషాల సమయంలో పది అంశాలతో కూడిన గూగుల్ ఫారం పూర్తి చేసి ఉపాధ్యాయలు అప్ లోడ్ చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడాన్ని యుటిఎఫ్ కూనవరం మండల కమిటీ తీవ్రంగా వ్యతిరేకించాం అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి యం రాంబాబు,కట్టం మహేష్,జి నాగదుర్గ,ప్రియాంక,సత్యవతి, శాంతి,మహాతి,ధనలక్ష్మి, వేటగాని లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడివరం గ్రామంలో దోమలమందు పిచకారి

– రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది.






**వి.ఆర్.పురం పెన్.పవర్.ఆగస్టు.28**
మండలపరిధిలోని ఉమ్మడివరం గ్రామంలో బుధవారం రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది.బుధవారం రెండవ విడత అల్ప సైపర్ మిత్రిన్,ఎ.సి.ఎం.అయిదుశాంతం దోమలమందు పిచకారి ప్రారంబించారు.గృహల పరిసరాల పరిశుభ్రత,మురికి గుంటలకు లార్వా మందు పిచకారి చేయటం,దోమతెరలు వాడేవిదానం గురించి,ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎం.టి. యస్.రాజేష్ యస్.యు.ఒ.శ్రీనివాస్ పి.హెచ్.ఎన్.భద్రకాళి హెచ్.ఎ శ్రీనివాస్ ఎ.ఎన్.ఎంపార్వతి ఆశలు మంగ,విజయ, తదితరు పాల్గొన్నారు.

# డా. వినయ్ సుంకర ఫౌండేషన్ సేవలు అభినందనీయం.





**ఏలేశ్వరం, పెన్ పవర్, ఆగస్టు 28:** డా. వినయ్ సుంకర ఫౌండేషన్ సేవలు అభినందనీయమని విజయ నర్సింగ్ హోమ్ వైద్యులు సఖిరెడ్డి విజయబాబు అన్నారు. ఏలేశ్వరంలో డా.వినయ్ సుంకర ఫౌండేషన్ మగ్గం వర్క్ శిక్షణ ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ మేనేజింగ్ ట్రస్టీలు సుంకర నాగేశ్వరరావు, వీరస్వామిలు సమాజంలో మంచి కార్యక్రమాలు చేపట్టి ప్రజా మన్నన లను పొందుతున్నారు అన్నారు. సుమారు 80 మంది మహిళలకు ఉచితంగా మగ్గం వర్క్ లో శిక్షణ ఇచ్చి మహిళలను సమాజంలో ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దేందుకు చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. అనంతరం 80 మంది మహిళలు కు మగ్గం వర్క్ శిక్షణ ధ్రువ పత్రాలను.అందజేశారు. మేనేజింగ్ ట్రస్టీ లు సుంకర నాగేశ్వరరావు , వీరాస్వామి పాల్గొన్నారు. డా.వినయ్ సుంకర ఫౌండేషన్ అధినేత సుంకర వెంకటేశ్వరరావు చేస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో చిదంబరం దివాన్ చెరువు నుండి ఫౌండేషన్ సభ్యులు హాజరయ్యారు.అల్లంపల్లి రూప మగ్గం వర్క్ శిక్షకురాలి గా వ్యవహరించారు. ఫౌండేషన్ అధినేత వెంకటేశ్వరరావు నేర్చుకున్న మహిళలను ఉద్దేశించి, చేసిన ప్రతి మగ్గం వర్క్ బ్లౌజ్ లు కూడా చాలా బాగా కుట్టారు అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## రెండు హైస్కూళ్లకు స్పోర్ట్స్ ఆఫ్ ఎక్స్ లెన్స్ అవార్డు

**కరప, పెన్ పవర్, ఆగష్టు 28:**మండల పరిధిలోని రెండు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలకు" స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్స్ లెన్స్" అవార్డు లభించింది. జాతీయ క్రీడాదినోత్సవం(ఆగష్టు, 29) పురస్కరించుకుని రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వులు మేరకు జిల్లా విద్యాశాఖ ఈ ఆవార్డు ప్రకటిస్తుంది. 2023-24 విద్యాసంవత్సరంలో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో వివిధ క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పాఠశాలలను గుర్తించి స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్స్ లెన్స్ అవార్డును జిల్లా విద్యాశాఖ ప్రకటించింది. అందులో భాగంగా గురజనాపల్లి పబ్బినీడి పాపారావు జెడ్పీ ఉన్నతపాఠశాలకు ఈ అవార్డు వచ్చినట్టు హెచ్ఎం ఎ. సాయిమోహన్ బుధవారం తెలిపారు. జాతీయస్థాయిలో రగ్బీ ఆటలోను, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఖోఖో, ఫుట్ బాల్ ఆటలలో ప్రతిభ కనబరచడంతో తమపాఠశాలకు ఈ అవార్డు వచ్చిందన్నారు. గురువారం కాకినాడలో డీఈఓ పి.రమేష్ నుంచి అవార్డును పీడీ కె. నాగలింగేశ్వరరావుతో కల్సి తీసుకోనున్నట్టు హెచ్ఎం తెలిపారు. అలాగే కరప నక్కా సూర్యనారాయణమూర్తి జెడ్పీ ఉన్నతపాఠశాలకు కూడా స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్స్ లెన్స్ అవార్డు వచ్చినట్టు హెచ్ఎం ఎం.శ్రీనివాసరావు తెలిపారు.

# మృతి చెందిన లైన్ మెన్ కుటుంబాన్ని ఆదుకున్న వైనం



**పెనుమంట్ర, పెన్ పవర్,ఆగస్టు 28:**విద్యుత్ షాక్ కు గురై మరణించిన లైన్ మెన్ రాజు కుటుంబాన్ని ఆదుకునేందుకు భీమలాపురం గ్రామ ప్రజలు అండగా నిలిచారు. వివరాల్లోకి వెళితే ఆచంట
భీమలాపురం గ్రామంలో లైన్మెన్ గా విధులు నిర్వహిస్తున్న రాజు ఆకస్మికంగా విద్యుత్ షాక్ కే గురై మరణించిన సంగతి పాఠకులకు విధితమే! అతి చిన్న వయసులోనే మరణించి భార్యా పిల్లలకు దూరమై అనాధలయన ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని దృఢ నిశ్చయంతో తమకు చేతనైన సహాయం అందించాలని గ్రామస్తులు మానవత్వంతో ముందుకు వచ్చారు. క్రమశిక్షణ కలిగిన లైన్ మాన్ గా ప్రతి ఒక్కరి మనసులు గెలుచుకున్న లైన్మెన్ రాజును స్మరించుకుంటూ యూనియన్ బ్యాంకులో లైన్మెన్ రాజు కుటుంబానికి 1లక్ష 35 వేల రూపాయలు బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుబ్బల మాధవరావు ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ చింతపర్తి సత్యనారాయణ సమక్షంలో ద్వాదశి సీతారామయ్య మొల్లేటి త్రిమూర్తులు, ముడకల రాము, తోటా త్రిమూర్తులు, కౌరు త్రిమూర్తులు, మరియు గ్రామ ప్రజలు కలిసి ఈ అమౌంట్ను రాజు కుటుంబానికి అందజేయడం జరిగింది.

# మా సమస్యలు పరిష్కరించండి మేడం


- కమిషనర్ కు నాలుగవ తరగతి ఉద్యోగుల విన్నపం
- సానుకూలంగా స్పందించిన కమీషనర్



**కాకినాడ.పెన్ పవర్ ఆగస్టు 28 :**తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కాకినాడ నగర పాలక సంస్థ నాలుగవ తరగతి ఉద్యోగులు బుధవారం మధ్యాహ్నం కమీషనర్ భావనకు వినతి పత్రం సమర్పించారు.ముందుగా పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు పలివెల వీరబాబు, అధ్యక్షుడు కె. సత్తిరాజు లు మాట్లాడుతూ ఏళ్ళతరబడి సేవలు అందిస్తున్న నగర పాలక సంస్థ నాలుగవ తరగతి ఉద్యోగులకు గుమాస్తాలుగా, బిల్ కలెక్టర్లు గా ప్రమోషన్లు అమలు కావడం లేదన్నారు. ఒకే క్యాడర్ లో మార్పులకు అవకాశం కల్పించాలన్నారు. నాలుగవ తరగతి ఉద్యోగులు ఏదైనా విన్నపము అందించినప్పుడు ఎండార్స్మెంట్ ఇప్పించాలన్నారు. అదేవిధంగా ఆదివారం, సెలవు దినాల్లో పని చేసినవారికి మరొకరోజు ఆప్షనల్ సెలవు ఇప్పించాలన్నారు. దీనిపై కమీషనర్ భావన స్పందిస్తూ ప్రమోషన్లకు ఖాళీల గురించి ఆరా తీసారు. సమస్య పరిష్కారానికి సానుకూలంగా స్పందించడం పట్ల నాలుగవ తరగతి ఉద్యోగుల అసోసియేషన్ తరపున ధన్యవాదములు తెలిపారు.
ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు ఎం. సత్తిరాజు, పి. భవాని, ఎం. వి.శ్రీనివాస్, ఎ. శ్రీనివాస్, జి. దుర్గారావు, ఐవి దుర్గారావు, కమల హాసన్, ఎన్. శివ, సుమంగళి, వై. జయరాజు, ఎం. కనకరాజు, కె. శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు.

- కలిసికట్టుగా తెలుగుభాషను కాపాడుకుందాం
- డాక్టర్ జోస్యుల కృష్ణబాబు



**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 28 :**స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ , పీ.జి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఇ.వి.ఎల్. నాయుడు తెలియజేశారు.ఆదిత్య డిగ్రీ కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.జ్యోతి ప్రజ్వలన, ప్రార్థన గీతంతో ప్రారంభమైన ఈ వేడుకలకు అధ్యక్షత వహించిన అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ వాడుక భాషలోనే పుస్తకాలు ఉండాలని వ్యవహారిక భాష కోసం ఉద్యమం చేసిన మహనీయుడు శ్రీ గిడుగు వెంకట రామమూర్తి అని అన్నారు. తెలుగు భాష వారోత్సవాలు నిర్వహించిన తెలుగు శాఖాధిపతి తేజేశ్వరరావును అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకినాడ జిల్లా సాహితీ స్రవంతి అధ్యక్షులు డాక్టర్ జోస్యుల కృష్ణబాబు మాట్లాడుతూ కలసికట్టుగా తెలుగు భాషను కాపాడుకుందాం అని పిలుపునిచ్చారు. శ్రీకాకుళం జిల్లా పర్వతాల పేటలో జన్మించిన గిడుగు పిడుగేనని తెలిపారు. కరడుగట్టిన గ్రాంథికవాదులకు ఎదురెళ్లి చేసిన వ్యవహారిక భాషా ఉద్యమాన్ని, ఆ ఉద్యమంలో ఎదుర్కొన్న సమస్యలను, చివరికి విజయం సాధించిన తీరును వివరించారు. తెలుగు భాషాభివృద్ధికి ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలను వివరిస్తూ, విద్యార్థులు పాటించవలసిన నియమాలు తెలిపారు. తెలుగు సాహిత్య మాధుర్యాన్ని పద్య సొగసులను వివరించారు. అనంతరం తెలుగు భాషా వారోత్సవాలలో నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు ప్రశంసా పత్రాలను మరియు జ్ఞాపికలను అందించారు.
ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన తెలుగు శాఖ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్ శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ ఎన్. సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సి. సత్యనారాయణ, ఇన్చార్జ్ ఎన్. మూర్తి, తెలుగు శాఖధిపతి టి. తేజేశ్వరరావు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థలు స్వంతవనరులు ఏర్పాటు చేసుకోవాలి

- స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ ఎస్. రత్నకుమారి



**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 28 :**
తూర్పుగోదావరి జిల్లా జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయము జిఎంసి బాలయోగి సమావేశ మందిరమునందు ఫిఫ్త్ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ ఎస్. రత్నకుమారి అధ్యక్షతన, ఫిఫ్త్ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ సభ్యులు కె.వి. రమణారెడ్డి ఎం ప్రసాద్రావు. ఎంవిఎన్. పద్మారావు.కే కృపారావు , జిల్లా పరిషద్ అధ్యక్షులు విప్పర్తి వేణుగోపాలరావు ఆధ్వర్యములో కాకినాడ జిల్లాకు సంబంధించిన డీఎల్డీవోలు, డిఎల్పిఓలు, ఎంపీడీవోలు, ఈవోపిఆర్ ,ఆర్డీలు పంచాయతీ కార్యదర్శులు , సర్పంచ్ లతో స్టేట్ ఫైనాన్స్ కమిషన్ సభ్యులు ఇంటరాక్టివ్ సమావేసము ఏర్పాటు చేసి అందు పంచాయతీ రాజ్ చట్టము అమలు మేరకు గ్రామస్థాయిలోనూ, మండల స్థాయిలోనూ, జిల్లా పరిషత్ స్థాయిలోనూ స్వంత వనరులను ఏ విధంగా అభివృద్ధి చేసుకొనవలెను పన్నులు నూరు శాతము ఏవిధముగా వసూలు చేయవచ్చును పెండింగు బకాయిలు ఏవిధముగా వసూలు చేయవచ్చును మొదలగు అంశములమీదను అదేవిధముగా రాబడులు ఏ విధంగా పెంచుకోవాలి. వాటి ద్వారా గ్రామపంచాయతీలలో అభివృద్ధి పనులు ఏవిధముగా చేయవచ్చును వంటి మొదలగు అంశములమీద ఫిఫ్త్ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ ఎస్. రత్నకుమారి , ఇతర ఫిఫ్త్ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ సభ్యులు సమావేశము నిర్వహించారు.సదరు సమావేశము నందు ముఖ్యంగా గ్రామస్థాయిలో ప్రధానమైన ఆస్తి పన్ను రాబడిలో ఇంటి పన్ను ప్రాముఖ్యమైనది అనియు సదరు పన్ను వసూలు విషయంలో పంచాయతీ కార్యదర్శులు ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారు. నూరు శాతం వసూలురాబట్టుటకు ఏ విధమైన పద్ధతులు అవలంబించాలి అనే అంశముల మీద పలు సూచనలు చేసి వారి ద్వారా తెలియపరిచిన అంశములను ప్రభుత్వానికి నివేదిస్తామని తెలియపరిచారు. అదే విధంగా ఇతర ఆస్తి పన్నులైన ప్రచారపు పన్ను, ఇతర పన్నులు. ఆక్షన్స్. ఫిష్ ట్యాంక్ వేలములు మొదలైన రాబడి పెంచే వాటిపై తీసుకున్న చర్యలు, అవలంబించవలసినటువంటి కొత్త సూచనలు సభ్యుల నుండి సేకరించి వివరించుట జరిగినది.తదుపరి మండల స్థాయిలోనూ, జిల్లా స్థాయిలోనూ, గ్రామస్థాయిలోనూ 2 సంవత్సరముల నుండి పెండింగ్ లో ఉన్న స్టాంపు డ్యూటీ, సీనరీ చార్జెస్ మరియు ఇతర గ్రాంట్ ఇన్ ఎయిడ్ నిధులు మరియు 15 ఫైనాన్స్ కమిషన్ గ్రాండ్ నిధులు ప్రభుత్వం నుండి విడుదలవుటకు నివేదికలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించగలమని ఫిఫ్త్ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ సభ్యులు సమావేశంలో సభ్యులకు వివరించారు.ఈ సమావేశమునకు జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఏ. రామచంద్రమూర్తి కాకినాడ జిల్లా- డిపిఓ - డిఎల్పిఓ, డిఎల్డీఓ, కాకినాడ జిల్లా కు చెందిన 20 మండలాల ఎంపీడీవోలు, ఈవోపీఆర్,ఆర్డీలు,పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు హాజరయ్యారు.

# చేంజెస్ ఆధ్వర్యంలో మీకు తెలుసా? ఐ.ఈ.సి కాంపెయిన్



**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 28 :**హెచ్ఐవి ,లైంగికంగా సంక్రమించే అంటువ్యాధుల గురించి సమాచారాన్ని అందించేందుకు, ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు రెండు నెలలపాటు (ఆగస్టు 12 నుండి అక్టోబర్ 11 వతేది వరకు)న్యాకో (నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్) నేతృత్వంలో " మీకు తెలుసా " రాష్ట్రస్థాయి "ఇంటెన్సిఫైడ్ ఐఇసి క్యాంపెయిన్" కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, కాకినాడ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి సూచనల ప్రకారం చేంజెస్ సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోంది. రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో భాగంగా సంత చెరువు కమ్యూనిటీ హాల్ నందు ఐ.ఈ.సి క్యాంపైన్ నిర్వచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో చేంజెస్ ప్రాజెక్ట్ మేనేజర్ దుర్గ భవాని మాట్లాడుతూ జనాభాలో హెచ్ ఐవి, సుఖ వ్యాధుల గురించి పరిజ్ఞానం, అవగాహన పెంపొందించడానికీ, సురక్షిత పద్ధతులు పాటించడానికి ,హెచ్ ఐవి ఉన్నవారి పట్ల వివక్ష తగ్గించేందుకు, ప్రజల్లో అవగాహన కలిగించి తద్వారా ఎక్కువ మంది హెచ్ ఐవి పరీక్షలు చేసుకునేందుకు ముందుకొచ్చేలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల కనుగుణంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో అవగాహనా కార్యక్రమాల్ని చేపడుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఇంటెన్సిఫయిడ్ ప్రచార కార్యక్రమాన్ని "మీకు తెలుసా ?" అన్న నినాదంతో ఎపి శాక్స్ చేపడుతోంది. ప్రపంచంలో అత్యధిక సంఖ్యలో హెచ్ ఐవి తో జీవిస్తున్న వారి సంఖ్యలో భారతదేశం రెండోది. దేశంలో హెచ్ఐవి ప్రాబల్యం తక్కువగా ఉన్నప్పటికీ, 2023 నాటికి సుమారు 25.44 లక్షల మంది హెచ్ఐవి తో జీవిస్తున్నారు. సంవత్సరంలో క్రొత్తగా హెచ్ ఐ వి కి గురికావడము జరుగుతుందని అన్నారు. జిల్లాల వారీగా క్రొత్తగా హెచ్ ఐవి బాధితుల పెరుగుదల చూస్తే 2007లో బాధితుల సంఖ్య పెరిగింది. అందుకే అనుమానం ఉన్నవారంతా సిగ్గు పడకుండా తప్పనిసరిగా రక్త పరీక్ష చేయించుకుని, ఒక వేళ హెచ్ ఐవి పాజిటివ్ అని బయటపడితే ఎఆర్టి సెంటర్లలో పేర్లను నమోదు చేసుకోవడం ద్వారా ఉచితంగా మందులు తీసుకుని ఈ వైరస్ నుండి పూర్తిగా కోలుకుని ప్రాణాల మీదకు రాకుండా కాపాడుకోవచ్చని చేంజెస్ సంస్థ కోరుతుందన్నారు.
గ్రామ స్థాయిలో గ్రామ సభలు నిర్వహించి హెచ్ ఐ వి ఎలా సోకుతుంది, ఎలా నివారించ వచ్చు, వ్యాధి సోకినా వారిపట్ల కలసి మెలసి ఎలా జీవించాలనే విషయాల్ని తెలియ చేస్తారు. గ్రామాధికారులు, విద్యార్థులు ఆరోగ్య కార్యకర్తలు ఈ సభల్లో పాల్గొంటారు. సమావేశాలు నిర్వహించి, సామాజిక మాధ్యమాల ద్వారా వీడియోలు, మీమ్స్, వంటి వాటి ద్వారా 1097 టోల్ ఫ్రీ నెంబరు ద్వార అవగాహన కల్పిస్తారు. పట్టణాలలోని అతి జన సాంద్రత కలిగిన ప్రాంతాల్లో ఆరోగ్య కార్యకర్తలు ఇంటి-ఇంటి ప్రచారం చేస్తారు. గ్రూపు మీటింగులు పెట్టి హెచ్ ఐ వి గురించి చర్చిస్తారు. హెచ్ ఐ వి వ్యాధిగ్రస్తులతో మాట్లాడించి వారు ఎలా ఆరోగ్యాంగా జీవిస్తున్నారో తెలియ చేస్తారు. హెచ్ ఐవి బాధితుల పట్ల వివక్ష కనబర్చకుండా వ్యవహరిస్తే వారు కృంగిపోకుండా సంతోషంగా బతకవచ్చనే విషయాన్ని తెలియజేస్తారు.రెడ్ రిబ్బను క్లబ్బుల ద్వారా విద్యార్థులు వారి స్నేహితులకు అవగాహనా కార్యక్రమాలు చేపడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో చేంజెస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పుష్పా కుమారి,జిజిహెచ్ హాస్పిటల్ ఏ ఆర్ టీ కౌన్సిలర్ ప్రసాద్, సి ఓ ధన లక్ష్మి, 80 స్వయం సహాయక మహిళా సంఘం సభ్యులు, వార్డు మెంబర్లు కుమార్ స్వామి, బాలరామ్,వీరలక్ష్మి,శివ,నాగదుర్గ పాల్గొనడం జరిగింది.

# పన్నుల వసూళ్లలో కాకినాడ నగరపాలక సంస్థ ముందంజ

రాష్ట్ర ఐదవ ఆర్థిక సంఘ కమిషన్ చైర్మన్ ఎస్. రత్నకుమారి



**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 28 :**పన్నుల వసూళ్లలో కాకినాడ నగరపాలక సంస్థ అన్ని మున్సిపాలిటీల కన్నా మిన్నగా ఉందని రాష్ట్ర ఐదవ ఆర్థిక సంఘ కమిషన్ చైర్మన్ ఎస్. రత్నకుమారి సంతృప్తి వ్యక్తం చేశారు. బుధవారం మధ్యాహ్నం ఫిఫ్త్ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ సభ్యులతో కలిసి కాకినాడ నగరపాల సంస్థకు విచ్చేశారు. ఈ సందర్భంగా కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్తో పాటు, జిల్లాలోని పలు మున్సిపాలిటీలు, నగర పంచాయతీల కమిషనర్లతో సమావేశమయ్యారు.
పన్నులు నూరు శాతం ఏవిధంగా వసూలు చేయవచ్చు, పెండింగు బకాయిలు, ఆదాయ మార్గాలు ఇలా నగరపాలక సంస్థ ఆర్థిక పరిపుష్టికి ఏవిధంగా అడుగులు వేయాలి? వంటి అంశాలపై సమీక్షించారు. కాకినాడ నగర పాలక సంస్థ ఆదాయ, వ్యయ వివరాలు, ఆస్తి, ఇంటి, ఖాళీ స్థలాలపై పన్నులు, ప్రకటనల ఆదాయం ఎంతెంత వసూలైంది? ఇంకెంత రావాల్సి ఉంది? వంటి వివరాలను కమిషన్ సభ్యులు అడిగి తెలుసుకున్నారు. పన్నుల వసూలు విషయంలో కాకినాడ నగర పాలక సంస్థ ఇతర మున్సిపాలిటీల కంటే మెరుగ్గా ఉందని వెల్లడించారు.
రాష్ట్ర ఐదో ఆర్థిక సంఘం కమిషన్ చైర్మన్ ఎస్. రత్నకుమారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు కె.వి. రమణారెడ్డి, ఎం.ప్రసాద్ రావు, ఎంవీఎన్.పద్మారావు, కే. కృపారావు, నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ శేఖర్, ఈఈ మాధవి, ఎంహెచ్ఓ పృథ్వీ చరణ్, ఏసీపీ నాగశాస్త్రులు తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఈ నెల 30న జిల్లా స్థాయి వన మహోత్సవం




జిల్లా అటవీ అధికారి ఎస్.భరణి

**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 28 :**ఈ నెల 30న జిల్లా స్థాయి వన మహోత్సవం కార్యక్రమాన్ని కాకినాడ జేఎన్టీయూలో నిర్వహించనున్నట్లు జిల్లా అటవీ అధికారి ఎస్.భరణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 30న వనమహోత్సవం కార్యక్రమంలో పాఠశాల,కళాశాల విద్యార్థుల భాగస్వామ్యం చేస్తు కాకినాడ జేఎన్టీయూలో వివిధ ప్రాంతాలతో కలిసి 3,000 మొక్కలు నాటుతున్నామని డీఎఫ్ఓ తెలిపారు.ఈ వన మహోత్సవం కార్యక్రమంలో కాకినాడ జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, వివిధ శాఖల అధికారులు పాల్గొంటారని ఆమె తెలిపారు.అదే రోజు రంగరాయ మెడికల్ కాలేజీ గ్రౌండ్ (ఆర్.ఎం.సి. గ్రౌండ్)లో 1750 మొక్కలతో పాటు తుని మండలంలోని ఆరు గ్రామాల్లో 1100 మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు.
ప్రజల భాగస్వామ్యంతో మొక్కలు నాటడం ద్వారా సుస్థిరమైన, ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అభివృద్ధి చేసి దానిని పరిరక్షించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.
అంతేకాకుండా పర్యావరణ పరిరక్షణ, అవగాహన కార్యక్రమాలలో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి మొక్కలు నాటే కార్యకలాపాలు, ఇతర అవగాహన కార్యక్రమాలు ఈ నెల పొడవునా నిర్వహించబడుతుందని జిల్లా అటవీ అధికారి ఎస్.భరణి తెలియజేశారు.

# దివ్యాంగుల కు ఉచిత బస్ పాస్ లు పంపిణీ



**పెనుమంట్ర,పెన్ పవర్,ఆగస్టు28:**మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నరసాపురం ఆర్టీసీ డిపో సౌజన్యంతో దివ్యాంగులకు బుధవారం ఉచితంగా బస్సు పాసుల పంపిణీ చేయడం జరిగింది. డిపో మేనేజర్ సత్తి సుబ్బన్న రెడ్డి, మానవత అధ్యక్షులు కర్రి కృష్ణారెడ్డి బస్సు పాసుల శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభాగ్యులను ఆదుకోవడంలో మానవతా సంస్థ ముందుంటుందని అన్నారు. శిబిరానికి మార్టేరు పరిసర ప్రాంతాల నుండి 70 మంది దివ్యాంగు లు బస్సు పాసులు పంపిణీ చేసారు. ఈ శిబిరంలో కార్యదర్శి శ్రీనివాసుల మురళీకృష్ణ, కోశాధికారి చదువుల నరేంద్ర, రీజనల్ చైర్మన్ బాణాల శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు అమృతవాక్కుల సత్యనారాయణ, నరసాపురం డిపో మేనేజర్ సత్తి సుబ్బన్న రెడ్డి, బోర్డు డైరెక్టర్ లు చిర్ల సూర్యనారాయణ రెడ్డి, పడాల జగన్నాథ రెడ్డి, మానవతా డ్రైవర్ గుబ్బల శ్రీనివాస్, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చట్టరీత్యాలు

పండితువిల్లూరులో అవగాహన సదస్సు



**పోడూరు, పెన్ పవర్, ఆగస్టు -28:**బాల్య వివాహాలు చట్టరీత్య నేరమని ఐసిడిఎస్ పోడూరు సూపర్వైజర్ కె. మోహన్ రాణి సూచించారు.
పోడూరు మండలం పండిత విల్లూరు గ్రామంలో పండితవిల్లూరు గ్రామ సచివాలయంలో ఇళ్ల లక్ష్మి చంద్రిక అధ్యక్షతన బాల్య వివాహాల పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల్య వివాహ నిరోధక అధికారుల కమిటీ సభ్యులకు ఐసిడిఎస్ సూపర్వైజర్ మోహనరాణి బాల్య వివాహ చట్టం -2006 గురించి బాల్య వివాహం చేయటం వలన జరిగే నష్టాల గురించి, బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమని, బాల్య వివాహాలు చేసిన మరియు ప్రోత్సహించిన అట్టి వారికి పడే శిక్షలు గురించి %జూశీఎంశీ% చట్టం గురించి తదితర విషయాలపై అవగాహన కల్పించి గ్రామంలో బాల్యవివాహాలు జరగకుండా కమిటీ బాధ్యత వహించాలని తెలియజేశారు. సర్పంచి ఇళ్ళ లక్ష్మి చంద్రిక మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలను వివరించారు. తల్లిదండ్రులు తొద్దరిపై వివాహాలు చేసి ఇబ్బందులు తెచ్చుకోకూడదని సూచించారు. బాల్య వివాహాలు చేసి శిక్షార్హులు కాకూడదని సూచించారు. ఈ మీటింగ్ కు హాజరైన సభ్యులు గ్రామ పంచాయతీ సెక్రెటరీ గారు-%ఎ%.వెంకటరాజు, గ్రామ వీఆర్వో గారు-%ఖ% శ్రీనివాస రావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వారు-%ఎ% సత్య ప్రియ రాం,%చీ+ూ% మెంబర్ గారు - %+% శామ్యూల్ జాన్సన్,వార్డ్ మెంబర్ -నామాల దుర్గాభవాని గారు, గ్రామ సచివాలయ సిబ్బంది,అంగన్వాడి వర్కర్స్, డ్వాక్రా సి ఎ లు తదితరులు పాల్గొన్నారు.